అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 10 జనవరి 2024 పేజీలు : 04

ఉమ్మడి అనంతపురం జిల్లాపై కన్నేసిన

# ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

- మొన్న కుప్పం-నేడు హిందూపురంలో పర్యటనలు
- టిడిపి కోటలో పాగాకు ప్రయత్నం


మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం, జనవరి 9 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర మంత్రి వర్గంలో కీలక మంత్రి అయిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వచ్చే ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నారు. అభ్యర్థుల ఎంపికలో పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తన ప్రతిపాదనలు అందజేయడంతోపాటు వారి ఎంపిక, గెలుపుకోసం కూడా సన్నాహాలు చేయడం విశేషం. బావా బామ్మర్దులైన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, సినీ నటుడు బాలకృష్ణలను టార్గెట్ చేస్తూ ఎన్నికల్లో వారు ఓ టమికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనదైన శైలిలో ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. నాలుగైదు నెలల కిందట టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో వైసీపీ బలోపేతం కోసం, చంద్రబాబుకు చెక్ పెట్టేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ప్రస్తుం అదే విధంగా సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నియోజకవర్గంలో ఆరు రోజులు పాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తిష్ట వేసి వైసీపీ క్యాడర్‌ను ఉత్సాహపరచడం చర్చనీయాంశంగా మారింది. గత రెండు రోజులుగా హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో గ్రామాల్లో పాటిస్తూ సభల్లో పాల్గొంటూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు గతంలో ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చినాక అమలు చేయలేదని, మళ్లీ ఇప్పుడు హామీలు ఇస్తున్నారని ప్రజలు నమ్మవద్దని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వివరిస్తున్నారు. హిందూపురం శాసనసభస్థానానికి వైసీపీ తరుపున

మిగతా 3 లో..

# సామాజిక సాధికార బస్సుయాత్ర సక్సెస్


బహిరంగసభలో మాట్లాడుతున్న ఎంపి, ఎమ్మెల్యేలు

సభకు హాజరైన సినీనటుడు అలీ →



వివరాలు 3 లో..

# అసమ్మతి నాయకుల చూపు కాంగ్రెస్ వైపు

❖ అధికార పార్టీ అభ్యర్థుల మార్పులతో గందరగోళం
❖ మాజీ ఎమ్మెల్యేతోపాటు..మాజీ ఎంపి త్వరలో కాంగ్రెస్‌లోకి..?
❖ కదిరిలో అంతుచిక్కని రాజకీయాలు
❖ పుట్టపర్తి సిట్టింగ్ ఎమ్మెల్యేను మార్చకపోతే కడపల వెంటే..
❖ వైకాపా యువ నేత త్వరలో టిడిపిలోకి
❖ ఎక్కడ చూసినా తాజా రాజకీయాలపైనే చర్చ


మాజీ ఎమ్మెల్యే కడపలతో పుట్టపర్తి అసమ్మతి నాయకులు, మాజీ ఎంపి కర్నల్ నిజాముద్దీన్



**కదిరి, జనవరి 9 ప్రభాతవార్త**

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండటంతో పలు పార్టీల్లో రాజకీయ వాతావరణం హాట్‌హాట్‌గా మారింది. ఇప్పటికే అధికార పార్టీ సిట్టింగ్ ఎమ్మె ల్యేల స్థానంలో 38 మందిని నియోజకవర్గ సమన్వయ కర్తలుగా నియమించారు. 3వ జాబితా విడుదల చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఇదిలా ఉండగా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశంజనసేన పార్టీ ఉమ్మడిగా ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారు. సంక్రాంతి తరువాత టీడీపీ, జనసేన ఉమ్మడి మొదటి జాబితా ప్రకటించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇరు పార్టీల రాజకీయాలు వేడెక్కాయి అనడంలో ఎలాంటి సందేహాలు లేవు. 2014, 2019 ఎన్నికల్లో హోరాహోరీగా వైసీపీ, టీడీపీలు పోటీ పడ్డాయి. 2014లో తెలుగుదేశం పార్టీకి 14 సీట్లు, రెండు పార్లమెంట్ సీట్లు సాధించగా, వైకాపా రెండు సీట్లతో సరిపెట్టుకుంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ 12 అసెంబ్లీ స్థానాలతోపాటు, రెండు పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుంది. ఈ ఎ న్నికల్లో తెలుగుదేశ ంపార్టీ చతికిల పడింది. అయితే మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి సోదరి వైఎస్.షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో ఒక్కసారిగా ఉమ్మడి జిల్లా రాజకీయాలు మారిపోయాయి. అధికార పార్టీలో సీటు రాని సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారన్న చర్చ పెద్ద ఎత్తున జిల్లాలో నడుస్తోంది. ఇదే అంశాన్ని రాజకీయ విశ్లేషకులు కూడా తమదైన శైలిలో తెలుపుతున్నారు. సీడబ్ల్యూసి మెంబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘువీరారెడ్డితో ఇప్పటికే పలువురు అధికార పార్టీ నాయకులు సమావేశమై చేరికపై సుదీర్ఘంగా మంతనాలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఇప్పటికే వైకాపాకు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రఘువీరారెడ్డితో బేటీ అయ్యారు. మరోవైపు పుట్టపర్తి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిపై అసమ్మతి నాయకుడు గరంగరం అవుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గ సీనియర్ నాయకులు, విద్యా సంస్థల అధినేత సోమఘట్టు సోమశేఖర్‌రెడ్డి, పాముదుర్తి మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తనయుడు ఇంద్రజిత్‌రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ జెసాయి నాగేంద్రనాథ్‌రెడ్డి, లోచర్ల విజయ్‌భాస్కర్‌రెడ్డిలు మంగళవారం కదిరిలో మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డితో బేటీ అయ్యారు. సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని మార్చకపోతే ఖరాఖండిగా కలిసి కట్టుగా కడపల మోహన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తామని సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి తమకు సముచిత స్థానం కల్పించడం లేదని ఇదే విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని వాపోతున్నారు. కదిరి సిట్టింగ్ ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి అతని అనుచర వర్గం త్వరలో కాంగ్రెస్ గూటికి చేరుతారన్న సమాచారం పట్టణంలో విస్తృతంగా చర్చ నడుస్తోంది. మాజీ ఎంపి కర్నల్ నిజాముద్దీన్ పార్టీ అధిష్టానంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ పార్టీకి గుడ్‌బాయ్ చెప్పే ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. వైఎస్ఆర్‌సిపి యువ నాయకులు పట్టణానికి చెందిన విద్యా సంస్థల అధినేత పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. ఇదే విషయంపై అధికార పార్టీ నాయకులు ఆయనను సంప్రదించి పార్టీలో కొనసాగాలని విజ్ఞప్తి చేసినప్పటికీ మున్సిపల్ చైర్మన్ పదవి అప్పగిస్తే కొనసాగుతానని లేకుంటే పార్టీని వీడుతానని అన్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ తాజా రాజకీయాలు రోజురోజుకు మలుపు తిరుగుతున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు.

**మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపి త్వరలో కాంగ్రెస్‌లోకి :**

మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డి, మాజీ ఎంపి కర్నల్ నిజాముద్దీన్ త్వరలో కాంగ్రెస్ గూటికి చేరుతారన్న వార్తలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే పార్టీ అధిష్టానంతో చర్చలు నడిపినట్లు సమాచారం. కడపల మోహన్‌రెడ్డి పుట్టపర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉంటారని ఆయన అభిమానులు, వైకాపా అసమ్మతి పార్టీ నేతలు ఇప్పటికే ఖరాఖండిగా చెప్పినట్లు సమాచారం వినిపిస్తోంది. మాజీ ఎంపి కర్నల్ నిజాముద్దీన్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో దిగేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. అయితే గత కొంతకాలంగా వైకాపా పార్టీ అధిష్టానంపై అసంతృప్తిగా ఉన్నారు.

**వైకాపాలో కొనసాగుతారా..**
**కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారా వేచి చూడాల్సిందే.. :**
**వైకాపా యువ నాయకులు టీడీపీలోకి..?**

నియోజకవర్గ వైకాపా యువనాయకులు ఎమ్మెల్యే టికెట్ దక్కక పోవడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ త్వరలో తెలుగుదేశం పార్టీలోకి చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు పట్టణంలో విస్తృతంగా చర్చ నడుస్తోంది. ఇదే విషయంపై అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు బుజ్జగించేందుకు ప్రయత్నాలు చేయగా బెడిసి కొట్టాయి. మున్సిపల్ చైర్మన్ కుర్చీ ఇస్తే పార్టీలో కొనసాగుతానని, లేకుంటే పార్టీ వీడేందుకు వెనకడుగు వేసే ప్రసక్తి లేదన్నారు. మరి ఉన్న పార్టీలో కొనసాగుతారా.. లేదా ఇతర పార్టీలోకి వలస బాట పడతారా వేచి చూడాల్సిందే.

ప్రజల ఉత్సాహం చూస్తుంటే..

# మళ్లీ సిఎంగా జగన్

❖ హిందూపురంలో మంత్రి విస్తృత సమీక్షలు ❖ వైఎస్ఆర్ విగ్రహావిష్కరణ


చలివెందులలో వైఎస్ఆర్ విగ్రహావిష్కరణ

**హిందూపురం టౌన్, జనవరి 9 ప్రభాతవార్త**

ఖచ్చితంగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని అర్థమవుతోందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, రాయలసీమ వైసిపి కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభివర్ణించారు. హిందూపురం నియోజకవర్గంలో మంత్రి రెండవ రోజు పర్యటన మండలంలోని ఏడు పంచాయతీల్లో కొనసాగింది. పూలకుంట, కగ్గల్లు, మనేసముద్రం, మలుగూరు, ఎం.బీరేపల్లి, చలివెందుల, బాలంపల్లి పంచాయతీల్లో మంత్రి పర్యటన చేశారు. చలివెందులలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహావిష్కరణ చేశారు. రాచపల్లిలో శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర ్భంగా బీరేపల్లి సదస్సులో మంత్రి మీ ఊరి కోడలిని హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టడం జరిగిందని అందరూ ఐక్యతతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్ పాదయాత్ర ముగించి నేటికి ఐదేళ్లు పూర్తయిందని, యాత్రలో తన దృష్టికి వచ్చిన సమస్యలను మేనిఫెస్టోలో పొందుపరిచి 99.5 శాతం హామీలు ఇప్పటికే సిఎం నెరవేర్చారన్నారు. కరోనా సమయంలో బాలకృష్ణ, లోకేష్, చంద్రబాబు హైదరాబాద్‌లో దాక్కున్నారని ప్రజలను పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. టిడిపి లాగా జన్మభూమి కమిటీలు వేసి ప్రజలను వైసిపి ప్రభుత్వం దోచుకోలేదని సచివాలయ వ్యవస్థ ద్వారా పేదల ఇంటి వద్దకే పథకాలు వచ్చాయన్నారు. ప్రజలు జగన్ పాలన గత చంద్రబాబు పాలన బేరీజు వేసుకుని ఓటు వేయాలని సూచించారు. హిందూపురం ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు దీపికమ్మ, శాంతమ్మలను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పరిశీలకులు రెడ్డి ఈశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గని, మాజీ సమన్వయకర్త వేణుగోపాల్‌రెడ్డి, మధుమతిరెడ్డి, గుడ్డంపల్లి వేణురెడ్డి, చల్లాపల్లి బాబురెడ్డి, కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కొటిపి హనుమంతరెడ్డి, శ్రీరామ రెడ్డి, కన్వీనర్లు రాము, సిపిసి సాదిక్, గుంతకల్లు రమేష్‌రెడ్డి, ఆర్‌కె ఖలీల్, ఉపేంద్రరెడ్డి, మహేంద్రనాథ్‌రెడ్డి, గిరి, నాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.


బీరేపల్లిలో ప్రసంగిస్తున్న మంత్రి

# అనంతలో కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

- టవర్‌క్లాక్ వద్ద బైఠాయింపు - స్తంభించిన ట్రాఫిక్ - ఉద్యతమైన ఆందోళన







నిరసన తెలియజేస్తున్న దృశ్యాలు

**అనంతపురం, జనవరి 9 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురంలో ఆందోళనలు ఉధృతం అవుతున్నాయి. ఎస్మా చట్టం ఎత్తివేసి తమ డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే విధంగా జిల్లా కేంద్రమైన అనంతపురంలో ఎక్కువ రద్దీగా ఉండే క్లాక్ టవర్ ప్రాంతంలో బైఠాయింపు చేపట్టడంతో ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి అరెస్టు చేయాల్సి వచ్చింది. వేతనాలు పెంచమంటే అంగణ్వాడీలపై ఎస్మా ప్రయోగించడం ఏంటి అంటూ అంగన్‌వాడీ, మున్సిపల్, సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను తక్షణం పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని కోరుతూ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి ర్యాలీగా ప్రారంభమై సప్తగిరి సర్కిల్ మ ఈదుగా టవర్‌క్లాక్ వద్దకు చేరుకుని బైటైఠాయించారు. ట్రాఫిక్ అంతరాయం కలగడంతో కార్మిక సంఘాల నాయకులు అంగన్‌వాడీ మున్సిపల్ ఉద్యోగ క ార్మికులను పోలీసులు అరెస్టు చేయడంతో ఆందోళనకారులందరూ ర్యాలీకి వెళ్లి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ తరలించారు. సమస్యలనైనా పరిష్కరించండి.జైలులోనైనా పెట్టండి అంటూ నినాదాలు చేశారు. 2, 4 టౌన్ సిఐలు శివరాములు, ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కార్మిక, ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేసి 2 టౌన్ స్టేషన్ తరలించారు.

జైల్ బరో కార్యక్రమంలో పాల్గొన్న వారు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు యేసురత్నం, సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగమణి, అంగన్‌వాడీ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు శకుంతల, రమాదేవి, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం ఎ ర్రిస్వామి తిరుమలేష్ మల్లికార్జున రాయుడు ఓబులపతి మంత్రి వరలక్ష్మి, చిరంజీవి, కృష్ణుడు, టిఎన్‌టియుసి పోతుల నరసింహులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తక్షణం అంగన్‌వాడీలను ఎస్మా పరిధిలోంచి తొలగించాలని, మున్సిపల్ కార్మికులకు ధరల కనుగుణంగా కనీస వేతనాలు 26వేలు చెల్లించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు సుప్రీం కోర్టు తీరు ్ప ప్రకారం సమాన పనికి సమాన వేతనం, మినిమం టైం స్కేల్, రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి మొండి వైఖరి వీడనాడి అంగన్‌వాడీ మున్సిపల్ సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని లేని పక్షంలో మా పోరాటాలు వీధి పోరాటాలుగా మార్చేస్తామని హెచ్చరించారు.

# వైసీపి ప్రభుత్వం పేరు గొప్ప ఊరు దిబ్బ

- కేవలం ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజలకు మంచి చేసిందే లేదు..
- టిడిపినేత పెరుమాళ్ల జీవానందరెడ్డి ధ్వజం

**అనంతపురం, జనవరి 9 ప్రభాతవార్త బ్యూరో**


టిడిపినేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

వైసీపీ ప్రభుత్వం పేరు గొప్ప ఊరు దిబ్బ తప్ప కేవలం ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని, సమాజానికి ఏమి చేశారని వైసీపీ వారు సామాజిక సాధికార యాత్ర చేస్తున్నారని గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గుంతకల్ నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి సామాజిక సాధికార యాత్ర కార్యక్రమం నిర్వహించడం సిగ్గు చేటన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి లేక అధికారంలోకి కొన్ని గ్రామాలు పట్టణం వెలబోతుంటే వీరి ఆర్భాటాలకి వాలెంటీర్లను అడ్డం బలవంతంగా ప్రజలను సభలకు రావాలని ఇబ్బందులు పెడుతూ జనం వచ్చారని చూపించు కోవడానికి సభలు ఏర్పాటు చేయడం సిగ్గు చేటని ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు. సామాజిక సాధికార బస్సు యాత్ర ఇంతటితో వైసీపీ ప్రభుత్వానికి అంతిమ యాత్ర అన్నారు. గుత్తిలో నారా చంద్రబాబునాయుడు కోట్ల రూపాయలు ఏర్పాటు చేసి మిడ్ పెన్నార్ నీటి ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే ప్రాజెక్టును గాలికి వదిలేయడం వల్ల గుత్తిలో నీటి సమస్య ఎక్కువైందన్నారు. గుక్కెడు నీరు కోసం మహిళలు ప్రజా సంఘాలు సైతం రోడ్డెక్కి నిరసన తెలియజేసినప్పటికీ ఇంత వరకు గుత్తిలో నీటి సమస్య తీర్చ లేదన్నారు. 20 రోజులకు ఒక్కసారి నీరు ట్యాంకర్ల ద్వారా పంపిణీ చేయడం వల్ల నిల్వ చేసిన నీరులో పురుగులు పడిన నీటినే వాడుకుంటూ అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చుట్టూ తిరుగుతున్న వారి గోడు ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డికి కనపడలేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు అంగన్‌వాడీ వర్కర్ల సమ్మె, మరోవైపు మున్సిపల్ కారిర్మకుల సమ్మె వారి సమస్యలు ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డికి జగన్‌మోహన్‌రెడ్డికి కనపడలేదా అన్నారు. ప్రత్యేక హోదా, సిపిఎస్ రద్దు, జాబ్ క్యాలెండర్ పోలవరం పూర్తి 45 ఏళ్లకే పింఛన్ ఇస్తామంత్రి మాట తప్పం మడమ తిప్పం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. గుంతకల్లులో స్పిన్నింగ్ మిల్ ప్రారంభిస్తామన్న వెంకటరామిరెడ్డి, ఇంత వరకు స్పిన్నింగ్ మిల్ ఊసే లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ అభివృద్ధి లేక ఆంధ్రప్రదేశ్ 30 ఏళ్ల వెనక్కి పడిందన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామాలు చేస్తున్నారు. ఎస్సీ నియోజకవర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే బహిరంగంగా ఆవేదన వ్యక్తం చేస్తుంటే వైసీపీ ప్రభుత్వం ఎలా ఉందో ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే బహిరంగంగా ఆవేదన వ్యక్త చేస్తుంటే వైసీపీప్రభుత్వం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రైతులు యువత ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలంటే నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. ఆరు నెలల్లో గుత్తిలో తాగునీటి శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి అసమ్మతి సెగ

-కొత్తవారికి అవకాశం కల్పించండి -మంత్రి పెద్దిరెడ్డికి నేతల వినతి

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 09, ప్రభాతవార్త ప్రతినిధి:**

పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిపై ఆ పార్టీ అసమ్మతి నేతలు గళం విప్పారు. మంగళవారం కదిరిలో మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి ఇంటిలో సమావేశమై పుట్టపర్తినియోజకవర్గంలో వైసిపి పార్టీ మనుగడ బహుదుర్బరంగా ఉందని, నూతన వ్యక్తికి అవకాశం కల్పించే దిశగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళాలని నిర్ణయించారు. వైసిపిలోని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని వ్యతిరేకిస్తూ 2014లో పుట్టపర్తి నియోజకవర్గం నుండి వైసిపి తరపున అభ్యర్థిగా పోటీ చేసి అపజయం పాలైన సిఇసి మెంబర్ కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాముదుర్తి రవీంద్రారెడ్డి కుమారుడు ఇంద్రజిత్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ లోచర్ల విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ నాగేంద్రకుమార్ రెడ్డిలు మోహన్ రెడ్డి ఇంటిలో కలసి నియోజకవర్గంలో తలెత్తుతున్న పలు అంశాలపై చర్చించారు. రాబోయే ఎన్నికలలో ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి అధిష్టానం అవకాశం కల్పిస్తే పార్టీ అపజయం పాలు కాక తప్పదని నిర్ణయిస్తూ పార్టీ నియోజకవర్గంలో విజయకేతనం ఎగురవేయాలంటే కొత్తవ్యక్తికి అవకాశం కల్పించే విధంగా వాస్తవ పరిస్థితులను అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళేందుకు అసమ్మతినేతలు వ్యూహం రచించారు. మంగళవారం రోజు వారు హిందూపురం పర్యటనలో ఉన్న మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డిని కలుసుకొని నియోజకవర్గంలో వైసిపిలో తలెత్తిన పరిణామాలను ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిపై పార్ట శ్రేణులు, ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. అధిష్టానం శ్రీధర్ రెడ్డికే అవకాశం కల్పిస్తే అపజయం పాలు కాక తప్పదని సమాలోచనలు చేసి అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని అసమ్మతి నేతలు మంత్రిని కోరగా, ఇంతవరకు పుట్టపర్తినియోజకవర్గ అభ్యర్థిత్వంపై నిర్ణయం తీసుకోలేదని మంత్రి వారికి చెప్పినట్లు నేతలు తెలియజేశారు. గత కొన్ని నెలలుగా నియోజకవర్గంలో వైసిపిలో రగులుతున్న అసమ్మతి ఒక్కసారిగా పెల్లుబికింది. 2009లో పుట్టపర్తి నియోజకవర్గం నుండి వైఎస్.రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన కడపల మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. ఈ నియోజకవర్గంలో ఆయనకు కొంత మేర ఒక ప్రత్యేక వర్గం ఉన్నది. 2014లో

మిగతా 3లో..

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణపై సన్నాహక సమావేశం



మాట్లాడుతున్న ఎంపి తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 9 ప్రభాతవార్త**

జనవరి 19వ తేదిన, విజయవాడలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా కార్యక్రమానికి ముందు చేపట్టాల్సిన కార్యచరణపై సన్నాహక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపి తలారి రంగయ్య అధ్యక్షతన కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకరవ్గ కేంద్రంలో శ్రీసుబ్రహ్మణ్ణేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులు, ఎ ంపిటిసిలు, వార్డు సభ్యులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ నాయకులు, పార్టీ నాయకులు, జేసియస్ మండల ఇన్‌చార్జ్‌లు, సచివాలయం కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాలలో ప్రభుత్వం చేత నామినేటెడ్ అయిన నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మేధ్యావులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం అందరికీ మేలు జరగాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 9 ప్రభాతవార్త**

క్రీస్తు కిరణములు సువార్త బృందం, ఆరాధన టీవి వారి సంయుక్త క్యాలెండర్ ఆవిష్కరణలో గౌరవ అనంతపురం పార్లమెంట్ సభ్యులు డాక్టర్ రంగయ్య మంగళవారం క్రైస్తవ ఆధ్యాత్మిక నూతన సంవత్సరం 2024 క్యాలెండర్ దైవజనులు, సువార్త యోధులు పాల్‌రాజు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన కా ్యలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి నిర్వహణలో ముఖ్య అతిథులుగా రంగయ్య ఆవిష్కరణ చేసి చర్చ్ కమిటీ అధ్యక్షులు, జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి అందించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రంగయ్య, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని మంచి జరగాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్‌ఆర్‌సిపి కార్యదర్శి బోయ తిప్పేస్వామి, చందన శివాజీ, క్రైస్తవ సంఘ నాయకులు రోజ్లీ రాజేష్, జోసెఫ్, కిశోర్, రవి, వినోద్, ఆనంద్‌మూర్తి, సెలిన చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



అంగన్వాడీ నిరసనలో పాల్గొన్న సిపిఐ నాయకులు

**కణేకల్లు, జనవరి 09 ప్రభాతవార్త:**

అంగన్వాడీ కార్మికులు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె 29వ రోజు సోమవారం కణేకల్లు పట్టణంలోని సమ్మె శిబిరానికి సిపిఐ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గౌస్‌పీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యల పైన వారి వేతనం పైన ముఖ్యమంత్రి కానీ, మంత్రులుగాని స్పందించి ఇవ్వడం భాధాకరమన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలు అంగన్వాడీ వర్కర్లకు వారు కోరిన వేతనాలు డిమాండ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుని పక్కన పెట్టి తన కేవలం మొండి వైఖరికి కొనసాగిస్తూన్నాడన్నారు. అంగన్వాడీలు సమ్మె చేస్తూ ఉంటే తాళాలను పగలగొట్టి వాళ్ల సమ్మెను భంగం చేయడానికి ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. వారి డిమాండ్లను పరిష్కరించకుండా వారి ఆవేదనని పట్టించుకోకుండా వేతనాలు పెంచకుండా వారి డిమాండ్లను పరిష్కరించకుండా గాలికి వదిలేసి కేవలం ఎన్నికలపై దృష్టి సాగిస్తూ వారి ఎమ్మెల్యేలు బదిలీ చేయడానికి బదిలీలపై దృష్టిసాదిస్తూ పూర్తిగా నిమగ్నం అయిపోయారన్నారు. అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపై తేచ్చి అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతు ఇచ్చి పరిష్కరం అయ్యేంతవరకు పోరాడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి మల్లా సర్మస్‌వలీ, పట్టణ సహాయ కార్యదర్శి జిఎం.బాష, శాఖ కార్యదర్శులు చందా హుసేన్, పి.హుసేన్, దళిత హక్కుల కార్యదర్శి జనార్ధన్, అనిమేష్, ఏఐఎస్‌ఎఫ్ మండల కార్యదర్శి శాంత్‌రాజు, ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్, మండల అధ్యక్షురాలు హసీనాబి, ఉపాధ్యక్షురాలు లలితమ్మ, హుస్సేన్‌బి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్‌లు పంపిణీ చేసిన సర్పంచ్ రంగప్ప



నూతన ఫెన్షన్‌లు పంపిణీచేస్తున్న సర్పంచ్

**బ్రహ్మసముద్రం జనవరి 09 ప్రభాతవార్త,**

మండలంలోని వేపులపర్తిలో నూతనంగా మంజూరైన ఫెన్షన్‌లు ముఖ్యమంత్రి జగన్ ఇచ్చినమాట ప్రకారం అవ్వతాతలకు 3000 ఫెన్షన్‌ను అందించిన వాటిని సర్పంచ్ రంగప్ప అధ్యక్షతన సమావేశం నిర్వహించి ఫెన్షనర్‌లకు వాలెంటీర్లద్వారా పంపిణీ చేశారు.అనంతరం కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన మాటనిలబెట్టుకొన్న జగన్‌ను 2024 ఎన్నికల్లో మరోసారి గెలిపించి ప్యాన్‌గుర్తుకు ఓటువేసి గెలిపించాలని నినాదాలు చేశారు.కళ్యాణదుర్గం నియోజక వర్గంకు ఎంయల్‌ఏ అభ్యర్థిగా ఎంపి పీడి రంగయ్యను గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సత్యమ్మ,నాయకులు మంజునాథ,శరణప్ప తదితరులు పాల్గోన్నారు.

## సమావేశంను విజయవంతం చేయండి



ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి

**బ్రహ్మసముద్రం జనవరి 09 ప్రభాతవార్త,**

కళ్యాణదుర్గం వైసీపి సమన్వయకర్త,ఎంపి పీడి రంగయ్య సమన్వయకర్తగా నియమించిన మెదటిసారి మండలంలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం భుదవారం మండలకేంద్రంలోని సర్పంచ్ పూజ డ్రిప్ ఫ్యాక్టరీలో మండలంలోని వైసీపి కార్యకర్తలతో ఉదయం 10 గంటలకు ఆత్మీయ సమావేశం నిర్వహిస్తారని ఈ సమావేశంకు మండల వ్యాప్తంగావున్న సర్పంచ్‌లు,ఎంపిటీసీలు,నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోని ఆత్మీయ సమావేశంను విజయవంతం చేయాలని ఒక పత్రికా ప్రకటనలో ఎంపిపి,కన్వినర్ బసవరాజు తెలిపారు

## ముఖ్యమంత్రి జగన్ మైనార్టీల ద్రోహి



పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న మైనార్టీ శ్రేణులు

**రాయదుర్గం, జనవరి 09 ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీల ద్రోహి అని మాజీ శాసనమండలి ఛైర్మెన్ ఎం.ఏ.షరీఫ్ విమర్శించారు. పట్టణంలోని అజీజియా షాదిమహల్‌లో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన మైనార్టీల ఆత్మీయ సదస్సు కార్యక్రమానికి మాజీ శాసనమండలి ఛైర్మన్ ఎం.ఏ.షరీఫ్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ముందుగా రాయదుర్గం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని షాది మహాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అజీజీయా షాది మహాల్‌లో నిర్వహించిన సమావేశానికి మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ శాసనమండలి ఛైర్మన్ ఎం.ఏ.షరీఫ్ మాట్లాడుతూ వైసిపి పాలనలో ముస్లిం మైనార్టీల మాన,ప్రాణాలకు రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ వైసిపికి తొత్తుగా మారిందని మండిపడ్డారు. రాష్ట్రంలో వైసిపి నాయకుల వేధింపులు కారణంగా కొన్ని మైనార్టీ కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బేల్‌రద్దు కాకుండా ఉండడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బిజెపి తొత్తుగా మారాడని మండిపడ్డారు. పార్లమెంటులో మైనార్టీల వ్యతిరేక బిల్లులు ఆమోదం పొందేందుకు వైసిపి ఎంపిలు ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు పలికి మైనార్టీలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడిది, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బంధం తండ్రి కొడుకుల బంధమని, కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ పేర్కొనడంలోనే వైసిపికి కేంద్రం సహరిస్తుందని స్పష్టంగా అర్థమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ టిడిపి నాయకులు చాంద్‌బాషా, పరిశీలకురాలు పర్వీన్‌భాను, సాలార్‌బాష, షేక్షావలి, సాయిబుద్దీన్, గౌస్మొద్దీన్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కండ్డిపూడి మాబుబాష, ఉస్మాన్, వినాయక్, జిలాన్ బాష పాల్గొన్నారు.

## కార్మికులతో చర్చించిన మున్సిపల్ ఛైర్మెన్, కమీషనర్



కార్మికులతో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్, కమీషనర్

**రాయదుర్గం, జనవరి 09 ప్రభాతవార్త:**

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డిలు మున్సిపల్ కార్మికులతో పట్టణంలోని త్రాగునీటి సమస్య, పారిశుద్ధ్యం కొరకు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో గత 15రోజుల నుంచి మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టడం వల్ల త్రాగునీటి సమస్య తీవ్రంగా ఏర్పండిందని, ప్రత్యామ్నయంగా కొంత మంది ఇంజనీరింగ్ కార్మికులు విధులకు హారుకావాలని మరియు రెగ్యులర్ కార్మికులను, చెత్త ట్రాక్టర్లను అడ్డుకోకూడదని పట్టణ ప్రజలకు సహరిస్తూ సమ్మెను కొనసాగించాలని తెలియజేశారు. దీనిపై మున్సిపల్ యూనియన్ నాయకులు మున్సిపల్ కార్మికులతో చర్చించి సానుకూలంగా తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్మెన్ వలీబాష, వైసిపి నాయకులు పొరాళ్ల శివ, వార్డు కౌన్సిలర్లు శివకుమార్, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు ఇన్‌చార్జీలు బీమనపల్లి దివాకర్, రామాంజినేయులు, నిజాముద్దీన్, తాడురు కృష్ణమూర్తి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, సిపిఎం నాయకులు నాగరాజు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన బ్రిడ్జి నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలి



కూలీపోయిన బ్రిడ్జి వద్ద నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు...

**కణేకల్లు, జనవరి 09 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఉన్న గంగలాపురం గ్రామానికి పోయే బ్రిడ్జి గతంలో కూలీ పోయిందని వెంటనే కూలీన బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి గౌస్‌పీర్ డిమాండ్ చేశారు. మంగళవారం కూలీన బ్రిడ్జి వద్ద సిపిఐ నాయకులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న శ్రీచిక్కన్నేశ్వర వడియార్ చెరువు దాదాపు 50 నుండి 60సంవత్సరాలు క్రితం నిర్మించారని, బ్రిడ్జిలు, వంతెనలు కొనసాగుతూనే వచ్చాయని, ఆనాటి నుంచి ఈనాటి వరకు పూర్తిగా మెత్తబడిపోయి దానిపై అధిక బరువుతో ప్రవేశిస్తున్న వాహనాల వల్ల పూర్తిగా కూలీపోవడం జరుగుతోందన్నారు. వంతనపై ప్రవేశించే గంగలాపురం గ్రామస్థులు రాకపోకలు ఆగిపోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, సంబంధించిన అధికారులు వెంటనే చొరవ తీసుకుని బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. లేకపోతే సిపిఐ పార్టీ తరుపున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ముల్లా సర్మస్‌వలీ, పట్టణ సహాయ కార్యదర్శి జిఎం.బాష, మాల్యం శాఖ కార్యదర్శి చందాహుసేన్, రాంనగర్ శాఖ కార్యదర్శి హుసేన్, దళితహక్కుల మండల కార్యదర్శి జనార్ధన్, ఆర్కే హనుమేష్, ఏఐఎస్‌ఎఫ్ మండల కార్యదర్శి శాంతరాజు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పార్వతిప్రసాద్, కణేకల్లు మండల అధ్యక్షురాలు హసీనా బాను, ఉపాధ్యక్షురాలు లలిత, హేస్సేన్‌బి, మూరెక్క తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాదీనం...

**బొమ్మనహాళ్, జనవరి 09 ప్రభాతార్త:**



స్వాదీనం చేసుకున్న మద్యంను చూపుతున్న పోలీసులు

ఆంధ్రాకు సరిహద్దున ఉన్న కర్ణాటక రాష్టం నుండి అక్రమంగా మద్యం ప్యాకెట్లు తరలిస్తున్న వ్యక్తిని అరెస్టుచేసి అతని వద్ద నుండి 120(90ఎంఎల్) కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాదీనం చేసుకున్నట్లు మంగళవారం ఎస్సై రామంజినేయులు తెలిపారు. మండలంలోని దేవగిరి గ్రామానికి చెందిన ఆంజినేయ్య అనే వ్యక్తి అక్రమంగా కర్ణాటక రాష్టం నుంచి మద్యం ప్యాకెట్లు తెచ్చి అమ్ముతుండగా గమనించి గ్రామంలో అరెస్టుచేసి కర్ణాటక మద్యంను స్వాదీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఆయన పేర్కొన్నారు.

## నేటి నుండి మండల స్థాయి ఆడుద్దాం ఆంధ్ర....

**బొమ్మనహాళ్, జనవరి 09 ప్రభాతవార్త:**

మండల స్థాయి ఆడుద్దాం ఆంధ్ర క్రీడా పోటీలు నేడు బుధవారం నుండి నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ షకీలాబేగం మంగళవారం ఓప్రకటనలో తెలిపారు. గ్రామస్థాయిలో ప్రతిభచూపిన క్రీడాకారులు మండల స్థాయిలో పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. బుధవారం గోవిందవాడ పాఠశాలలో ఖోఖో, క్రికెట్, బొమ్మనహాళ్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్, బ్యాట్మిటన్, కబ్బడి పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 29,30వ తేదీల్లో నియోజకవర్గ స్థాయిలో ఆటలపోటీలు జరుగుతాయని తెలిపారు.

## అరోగ్య సురక్షతో వ్యాధులకు చికిత్స



లబ్దిదారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

**డి.హిరేహాళ్ జనవరి 9 ప్రభాతవార్త**

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో చిన్న వ్యాధుల నుండి పెద్ద వ్యాధుల వరకు గుర్తించి చికిత్సలు అందించడం జరుగుతోందని సర్పంచి లక్ష్మి తెలిపారు. మంగళవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని ఆమె ప్రసంగించారు. ఆరోగ్య సురక్ష శిబిరం ద్వారా సామాన్య ప్రజలకు ఆరోగ్య పరమైన సమస్యల పరిష్కారంకు దోహద పడుతుందని నిపుణులైన వైదులు రోగులను పరీక్షించి వ్యాధిని గుర్తించి తగిన మందులు మాత్రలు ఉచితంగా పంపిణీ చేయడం జగనన్న మహాయజ్ఞంగ చెప్పుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యరకమంలో ముందుగా ఆమె కోఆప్షన్ సభ్యుడు అబీబుల్లా వైకాపా సీనియర్ నాయకులు సింగాడి జగదీష్, రహంతుల్ల, సింగాడి మంజునాథ, శివారెడ్డిలతో కలిసి డా. బీ. ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయవిగ్రహం సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో డి.హిరేహాళ్ పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్యులు నాజనీన్, మోహన్‌సాయి, ప్రదీప్తి 413 మందిని పరీక్షించి వ్యాధులకు తగిన మందులు, మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏ.ఎస్.వి.రమణ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఎంపీహెచ్‌ఈఓ రాజశేఖర్, సూపర్‌వైజర్ జి.శాంతకుమారి, టెక్నీషియన్ ప్రతాప్, ఫార్మసిస్ట్ శివయ్య, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

## గొంతు నొక్కుతున్న జగన్న



దర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న అంగన్వాడీలు

**డి.హిరేహాళ్ జనవరి 9 ప్రభాతవార్త**

నాడు నా అక్క చెల్లమ్మలంటివి నేడు మా అందరి గొంతు నొక్కుతునవా మా జగనన్న మాగోడు నీకు తగులుతుదన్న అంటూ ప్రజెక్ట్ అధ్యక్షులు గోవందమ్మ బాధను వ్యక్తం చేశారు. మంగళవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో సీఐటీయూ నాయకులు లోకేష్, మల్లికార్జునలతో కలసి దర్నా శిబిరంలో రాష్ట్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలుచేస్తు జీఓ నెం.2ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత 29 రోజులుగా సమ్మె చేస్తున్న తమ న్యాయమైన డిమాండ్లపై స్పందించకపోగా ఎస్మా చట్టం తీసుకురావడం ఎంతవరకు సమంజసమని అంగన్వాడీలు రాష్ట్ర సి.ఎం.ను ప్రశ్నించారు. ప్రభుత్వం నియంతృత్వ వైఖరిని ఇలగే కొనసాగిస్తే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించిరు. ఈ కార్యక్రమంలో నాయకులు రూప, అనూరాధ, లలిత అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ



పెన్షన్ పంపిణీ చేస్తు ఎంపిపి, సర్పంచులు

**అగళి, జనవరి 9 ప్రభాతవార్త**

మండలపరిధిలోని పూలపాల్లి గ్రామంలో 2750 నుంచి 3వేలకు పెన్షన్‌ను పెంచారు. అది జనవరి నెల నుంచి పెంచిన పెన్షన్‌ను పంపిణీ చేస్తున్నామని ఎంపిపి రేణుకా కామరాజు మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, వైఎస్‌ఆర్‌సిపి మండల కన్వీనర్ శ్రీనివాస్, వైఎస్‌ఆర్‌సిపి సోషియల్ మీడియా కో ఆర్డినేటర్ నారాయణ, సర్పంచులు ముద్దరాజు, రామకృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్ చెప్పిన విధంగా వృద్దులకు, అంగవైఖల్యులకు 3వేల పెన్షన్‌ను పంపిణీ చేస్తున్నారని తెలిపారు.

## 29వ రోజు.. 29 ఆకారంలో నిరసన

**అగళి, జనవరి 9 ప్రభాతవార్త**



నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు, ఆయాలు, కార్యకర్తలు 29వ రోజు కొనసాగిస్తున్నారు. 29వ రోజు అయిన తమ సమస్యలపై ప్రభు త్వం స్పందించకపోవడంతో 29వ ఆకారంలో కూర్చుని అంగన్ వాడీలు తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర వ్వహించారు. డబ్బుతో ముడిపడి ఉన్న సమస్యను విడిచిపెట్టి మిగతా వాటిపై దృష్టి సారిస్తున్నారని, చాలి చాలని జీతాలతో బతుకునీడుస్తున్నామని, నిత్యావసర ధరలు ఆకాశాన్నింటుతున్నా జీతాలను మాత్రం పెంచకుండా ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తోందని, మొండి వైఖరిని వీడనాడి తమ సమస్యలను పరిష్కరించాలని 29 ఆకారంలో కూర్చుని నిరసన వ్యక్తం చేశారు.

## అయ్యప్పల ఇరుముడి పూజ



స్వాములు ఇరుముడిలో నాయకుల మిత్రులు

**డి.హిరేహాళ్ జనవరి 9 ప్రభాతవార్త**

డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని రామాలయంలో మంగళవారం అయ్యప్ప స్వాములు ఇరుముడి పూజా కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి పాల్గొన్నారు. విద్యాకమిటీ ఛైర్మెన్, గురుస్వామి తొండ వెంకటేశులు, యాదవవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్ ఇతర స్వాములు చేయించిన ఇరుముడి పూజలకు హాజరై స్వాములను శబరిమలైకు సాగనంపారు. స్వాములు అయ్యప్పస్వామి దివ్య క్షేత్రంకు క్షేమంగా వెళ్ళి దర్శనం అనంతరం తిరిగి క్షేమంగా ఇల్లు చేరుకోవాలని వారు ఈ సందర్భంగా ప్రార్తించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాసులురెడ్డి, రాళ్ళ తిమ్మారెడ్డి, ఎరిస్వామి, మంజునాథ, గోవిందు, గోవర్ధన, మనోహర్, స్వాముల కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులు పాల్గొన్నారు.

## మంత్రిని కలసిన అమరాపురం జడ్పిటిసి దంపతులు



మంత్రిని కలసిన అమరాపురం జడ్పిటిసి దంపతులు

**అమరాపురం,జనవరి 9,ప్రభాతవార్త**

అమరాపురం మండలం జిల్లా పరిషత్ సభ్యురాలు స్వారక్క,అమె భర్త పి.ఆర్.నరసింహమూర్తిలు రాయలసీమ రీజనల్ కోఆర్టినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని హిందూపురంలో సోమవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలసినట్లు వారు పేర్కొన్నారు.అదేవిధంగా మడకశిర నియోజకవర్గం పరిశీలకుడు పోకుల అశోక్ కుమార్‌ను,హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతను,హిందూపురం సమన్వయకర్త దీపికను కూడా కలిశారు.ప్రస్తుతం మడకశిర నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో వైకాపా పార్టీ తరుపున ఎన్నికల బరిలో దిగాలనే ఉద్దేశంతో పార్టీ ఆధిష్టానానికి పి.ఆర్.నరసింహమూర్తి తన దరఖాస్తును అందజేశారు.ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్నందున అభ్యర్తుల ఎంపిక జరుగుతున్న దృష్ట్యా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలవడంతో పాటు తన అభ్యర్థిత్వాన్ని అమోదించే విధంగా ముఖ్య మంత్రి జగన్‌రెడ్డికి సూచించే విధంగా కోరినట్లు వారి సన్నిహితులు పేర్కొన్నారు.మడకశిర నియోజకవర్గంలో వైకాపా పార్టీ తరుపున ఎన్నికల బరిలో కేవలం ముగ్గురి పేర్లు మాత్రమే సర్వేలో తెలినట్లు ప్రచారం జరుగుతుంది.అందులో పి.ఆర్.నరసింహమూర్తి కూడా ఉన్నట్లు తెలుస్తుంది.

## ప్రజా సమస్యలపై స్పందించండి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హెచ్‌వి వెంకటేష్, జిల్లా కలెక్టర్ శుభా కళ్యాణ్

**పావగడ, జనవరి 9 ప్రభాతవార్త**

జిల్లా తాలూకా స్థాయి అధికారులు ప్రజా సమస్యలపై స్పందించి ప్రజాసేవలో పాల్గొని ప్రజల మన్నన పొందాలని తుమకూరు జిల్లా కలెక్టర్ శుభకళ్యాణ్ సూచించారు. మంగళవారం పావగడలోని ఎస్ఎస్‌కె రంగ మందిరంలో ఏర్పాటు చేసిన జనతా దర్శన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు రెవెన్యూ శాఖలో అధిక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వాటిని స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. అధికారులు పారదర్శకతతో పనిచేసి ప్రజా సమస్యలకు స్పందించాలన్నారు. సంక్రాంతి లోపు రైతుల ఖాతాల్లోకి నేరుగా కరువు పరిహారాన్ని జమ చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి వెంకటేష్ మాట్లాడుతూ.. బ్రోకర్ వ్యవస్థను నిర్మూలించి ప్రజలకు నేరుగా వారి సమస్యలను పరిష్కరించేందుకు ఇటువంటి సమావేశాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఈ సమావేశాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం ప్రజలు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాలను ఆయా శాఖాధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, తాలూకా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పారించండి

**అమరాపురం,జనవరి 9,ప్రభాతవార్త**



రికార్డులను పరిశీలిస్తున్న డిఎస్పి

అమరాపురం పోలీస్ స్టేషన్‌ను మంగళవారం పెనుకొండ డిఎస్పి హుస్సేన్ పీరా రికార్డుల పరిశీలన నిమిత్తం విచ్చేశారు. ఇందులో మడకశిర సిఐ సురేష్ బాబు, అమరాపురం ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు.మండలంలోని క్రైమ్ వివరాలను తెలుసుకోవడంతో పాటు అసాంఘిక కార్యక్రామాలైన మట్కా,గ్యాంబ్లింగ్,కర్ణాటక మద్యం తదితర కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపాలని ఆయన సూచించారు. అనంతరం స్థానిక సిఐ,ఎస్ఐతో పాటు సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మడకశిర నియోజకవర్గంలో కర్ణాటక బార్డర్ ఏరియా పరిధిలోని గ్రామాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.రాబోవు అసెంబ్లి ఎన్నికలను దృష్టిలో ఉంచుకోని బార్డర్ ద్వారా కర్ణాటక మద్యం అక్రమంగా తరలి రాకుండా గట్టి నాఘా ఉంచాలన్నారు. అదేవిధంగా మడకశిరలోని సమస్య గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రస్తుతం గ్రామాలలో ఉన్న పోలింగ్ స్టేషన్‌లోపల ఉంటే తమ దృష్టకి తీసుకువస్తే సమస్య పరిష్కరించాడానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా ఎన్నికల దృష్టిలో ఉంచుకోని బార్డర్ ఏరియాలో నిఘా పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామాంజనేయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపిన జెసి ఉపాధ్యాయాయ సంఘం



ఆర్థిక సహాయం అందజేస్తున్న ఉపాధ్యాయులు

**గోరంట్ల,జనవరి 9,ప్రభాతవార్త**

సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె మంగళవారానికి 21వ రోజుకు చేరుకోగా ఈ సమ్మెకు మద్దతుగా మండల పరిధిలోని జేఏసి ఉపాధ్యాయ నాయకులు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా ఎల్లవేళలా వెన్నంటే అండగా ఉంటామని సంఘీభావం తెలుపుతూ సమ్మెకు బలము సమకుర్చుటకు ఆర్థిక సహాయంగా రూ.20 వేల రూపాయలు అందజేశారు. అదేవిధంగా గోరంట్ల మండల ఆఫీస్ సిబ్బందికి కూడా రూ 40 వేల రైపాయలు అందజేసి స్పూర్తిని నింపారు.ఈ కార్యక్రమంలో జేఏసి ఉపాధ్యాయ నాయకులు దామోదర్‌రెడ్డి,మురళీ,చాంద్ బాషా,కిష్టప్ప,సూర్యనారాయణరెడ్డి, నగేష్,శ్రీరామ్ నాయక్,బాలకృష్ణ,అశోక్,నాగరాజు,ఆదినారాయణ పాల్గొన్నారు.

## పెన్నా నదీ పరివాహ ప్రాంతాన్ని పరిశీలించిన పోలీసులు

**కంబదూరు,జనవరి 9,ప్రభాతవార్త**

కంబదూరు మండల పరిధిలోని గుళ్యం,నూతిమడుగు,రాళ్ళనంతపురం, కర్తనపర్తి గ్రామాల సమీపంలో ఉన్న పెన్నా నది ఇసుక నది పరివాహ ప్రాం తాలను మంగళవారం ఎస్ఐ యువరాజ్ సిబ్బందితో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ గ్రామస్తులకు పోలీసులు అవగాహన కల్పించారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలియజేశారు.



ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసుల దృశ్యం

